ఒంటరిదైన
ఆమెకు
ఆ పెద్ద మనుషులు
మిగిల్చిందేమిటి?

ఎస్. వివేకానంద
కథ

# దాహం

ఆ ఊళ్ళో సైదులమ్మ సారా దుకాణానికి బోలెడంత డిమేండుంది.

కల్తీలేని సరుకు ఆమె దగ్గర దొరుకుతుంది. చదువుకున్నవాళ్ళు... ఉద్యోగస్తులు సైతం సాయంత్రం కాగానే సారా ఆమె కొట్లోనే తాగేటందుకు ఇష్టపడతారు.

పెద్దరెడ్డి పాతిక ఎకరాల పొలం అమ్మేసి మద్రాసెళ్ళి ఏకబిగిన తెలుగుసినిమాలు తీసి వ్యాపారం దెబ్బతినడంవల్ల నెత్తిన చెంగేసుకు తిరిగొచ్చాడు. మంచి పరదా మనిషి రెడ్డి! పైగా టేస్ట్ వున్నవాడు— పోయింది పోగా ఊళ్ళో కొబ్బరితోట, మామిడి తోట వుంది.

సినిమా అనుభవం వక్కటేకాదు... రాజకీయాల్లో కూడా ప్రవేశం వుంది రెడ్డికి! రెండుసార్లు ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయాడు.

మనిషి యాభైయ్యోపడిలో కొచ్చినా కంటికి వచ్చిన ఆడది కనిపిస్తే ఎగరేసుకుపోవటానికి వెనకాడడు.

చాలాఏళ్ళుగా సైదులమ్మమీదే రెడ్డి దృష్టి కేంద్రీకృతమైంది.

సైదులమ్మను మాత్రం లొంగదీసుకోలేకపోతున్నాడు.

ఆమె దుకాణంలో తాగినప్పుడు వచ్చేమత్తుకంటే... ఒలకబోసే వయ్యారం... రువ్వే చిరునవ్వులో మరింత 'కిక్కు' అనిపిస్తుంది.

ఉంగరాల చేత్తో మీసం దువ్వుకుంటూ ఠీవిగా నడుస్తూ వచ్చిన రెడ్డి సైదులమ్మ సారా కొట్టుముందు నిలబడ్డాడు.

"అట్టా కూకోండి రెడ్డిగోరూ... ఓ



గళాసిమ్మంటారా..." వగలు బోతు అడిగింది.

"అందుకేగా వచ్చింది. ఊ... అందించూ..." చెక్కబల్లమీద కూర్చున్నాడు రెడ్డి.

సారా గ్లాసు అందించింది.

"నిన్ను చూస్తాంటే... మరో పదెకరాలు తెగనమ్మి మళ్ళీ సినిమా తియ్యాలనిపిస్తోందే...."

"ఎందుకంట...?" కనురెప్పలు టపట

పలాడిస్తూ అడిగింది.

"ఎందుకేంటి....? — నా పిక్చర్లో నిన్ను హీరోయిన్ను చేసేస్తాను..."

"సాల్లెండి మీ ఎకసెక్కాలు..." వెళ్ళి గల్లాపెట్టె ముందు కూర్చుంది.

సినిమాలో వేషమిస్తానంటే నైనా తనతో సైదులమ్మ మద్రాసు వస్తానంటుందేమోనని ఆశ!

రెడ్డిలో చావని కోరిక ఒక్కటే వుంది అది... సైదులమ్మని సొంతం చేసుకోవాలనుకోవటం.

"ఇదిగో సూడూ... నువ్వు హీరోయిను వైపోతే... రెండేళ్ళు తిరిగేసరికి... స్వంతంగా బంగళా కొనుక్కోవచ్చు!... కార్లో తిరగచ్చు... విమానాల్లో ఎగరొచ్చు... నా మాటవింటే బాగుపడతావ్!!!" మరో వుచ్చు విసిరేడు.

"గుడిశలో బతికేదాన్ని... నాకెందుకులే అవన్నీ..." వ్యాపారం చూసుకుంటూనే జవాబిచ్చింది.

ఓసినీయమ్మ... కొరకరాని కొయ్యవిగదే. ... మనసులోనే గొణుక్కున్నాడు. సిగరెట్ వెలిగించి మరో గ్లాసు తెమ్మన్నాడు.

ఇంతలో గుడ్డలకొట్టు గోవిందయ్య అక్కడికి చేరుకున్నాడు.

రెడ్డిని చూసి ముఖంచాటేశాడు!

"సిగ్గుపడమాక గోవిందయ్యా... వట్టిచేతుల్తో రాకపోతే.. సైదులమ్మకో కంచిపట్టుచీర తేకూడదూ..." జోక్ చేశాడు రెడ్డి.

"నేనొచ్చేది ఓ గ్లాసు సారాగొంతులో పోసుకుపోదామని... మీరేమో ఈవిధంగా ఆటలు పట్టిస్తారు..." బిడియపడుతూనే అన్నాడు గోవిందయ్య.

గోవిందయ్యను చూడగానే అతగాడు అడక్కుండానే గ్లాసులో సారా పోసి తీసుకొచ్చి అందించింది సైదులమ్మ.

"చూశావా గోవిందయ్యా... సైదులమ్మకి నువ్వంటేనే ఇష్టం..." మరకేశాడు రెడ్డి.

సైదులమ్మ నొసలు చిట్లించినా వ్యాపార ధోరణిలో నవ్వేసింది.

"మీ వంటోళ్ళకే లొంగనిది... ఇక నాలాటివాడు దానికో లెక్కా...?..." ముక్కుమూసుకుని మందుగ్గటగటా తాగేశాడు గోవిందయ్య.

"గోవిందయ్యా... నీకో మాట చెప్పేన్నా...? నీ పెళ్ళాం నా తమ్ముడితో లేచిపోయింది గదా... ఎన్నాళ్ళని వంటరిగా వుంటావ్... పిల్లాజల్లా ఎట్టాగూ లేరు నీకు... హాయిగా సైదులమ్మలాంటి చక్కని ముక్కని పెళ్ళిచేసుకోరాదూ..."

రెడ్డిమాట గోవిందయ్యని చక్కలిగిలి పెట్టినా "నేనట్టాంటోడినా రెడ్డిగారు..." బింకం ప్రదర్శించాడు.

"చూడూ.... నీకూ... నాకూ... ఇక్కడ కొచ్చే చాలామందికి సైదులమ్మ మీదే కన్ను! ఎవ్వరికీ అందకుండా పోతోంది..." పళ్ళు కొరుకుతూ కసిగా అన్నాడు.

గోవిందయ్య ఆలోచన గతంలోకి జారిపోయింది...

ఏడాది కితం మనసులో మాట... గుండెలో కోరిక దాచుకోలేక సైదులమ్మకి తన ఆరాటం విన్నవించుకొన్నాడు. బేరాము పట్టుచీరె కాళ్ళ ముందుంచాడు. పెళ్ళాడతా

వని ప్రాధేయపడ్డాడు. కానీ వ్యవహారం బెడిసికొట్టింది. చావుతప్పి కన్నులొట్టపోయి.. నీరుకారిపోయిన గోవిందయ్య అప్పట్నించి అలాంటి ఆలోచనను దూరంగా నెట్టేసి కేవలం చూసి తృప్తిపడుతూ వస్తున్నాడు.

"ఏమిటి గోవిందయ్యా కలకంటున్నావా?.... అటుచూడు..." రెడ్డి పక్కనే వున్న గోవిందయ్యను చేత్తో కుదిపేడు.

"బంగారం కొట్టు బ్రహ్మానందం కాదటండీ ఆ వచ్చేది..." కళ్ళు పెద్దవి చేస్తూ అన్నాడు.

"కరెక్టుగా చెప్పావ్! నీకింకా మైకం కమ్మలేదు.. వీడి ముఖానికి సైదులమ్మ కావాల్సి వచ్చింది..." కచ్చగా మాట్లాడేడు రెడ్డి.

"ఆ సంగతి మీకెట్లా తెల్సా...?"

"ఉండు చెప్తా!... ఏం బ్రహ్మానందం?... రవ్వల వుంగరం తెస్తున్నావా... బంగారపు నాన్తాడు చేసి తీసుకొచ్చావా...

"ఎవరికీ..." ప్రశ్నిస్తూ వెకిలిగా నవ్వాడు.

"అనుకున్నట్టు జరిగితే... పదితులాలు పెట్టి నాలుగు పేటల బంగారపు గొలుసే చేయించి ఇచ్చేవాడ్ని... కానీ ఏం లాభం..." నిరుత్సాహంగా జవాబిచ్చాడు బ్రహ్మానందం.

"అందర్నీ ఎదవల్ని చేస్తోందన్నమాట..." పళ్ళు కొరికాడు గోవిందయ్య.

"దారి తప్పివచ్చినట్టున్నారు బెమ్మంగోరూ...

ఓగళాసిమ్మంటారా..."నగలుపోతూ సారా గ్లాసు అందించింది సైదులమ్మ.

"ఒసి దీనిదుంపతెగిపోను... వద్దనుకుంటున్నా... దీని ముఖం చూస్తుంటే తాగాలనిపిస్తుందీ..." అందుకున్న గ్లాసులో మందుతో గొంతు తడుపుకున్నాడు బ్రహ్మానంధం.

"మనకు తెలిసి దీనికి మొగుడు మొద్దులు ఎవ్వరు వున్నట్టు లేదు. పెళ్ళి పెటాకులూ లేకుండా నక్కతే బతుకుతున్నదంటే ఆశ్చర్యంగానేవుంది..." ఈసారి లంకపొగాకు చుట్ట వెలిగించాడు రెడ్డి.



## రోడ్డు

నగరానికి వచ్చిన ఓ పల్లెటూరి వ్యక్తి దారిన వెళ్తున్న ఒకాయన్ని అడిగాడు—

"ఈ రోడ్డు ఎటు వెళ్తుందండీ?"

"నడుచుకుంటూ వెళ్తే స్టేషన్కి, ఆటోలో వెళ్తే ఆస్పత్రికి" చెప్పాడా వ్యక్తి.

—మహర్షి (కొత్తగూడెం)

కోరిక తీరని ముగ్గురూ మాటల్తో తృప్తిపడుతూ దాహం తీర్చుకున్నారు. మత్తు మాటల్ని మింగేసే స్థితి రాకముందే ఎవరిళ్ళకు వాళ్ళెళ్ళిపోయారు.

అప్పటికి రాత్రి తొమ్మిది దాటింది! సైదులమ్మ కూడా కొట్లో సామాను సర్దుకుని ఇంటికెళ్ళి పోయే ప్రయత్నంలో వుంది.

లాఠీ ఊపుకుంటూ నాంచారయ్య అటు కేసొచ్చాడు.

పోలీసోడైనా మనసు విప్పి అసలు విషయం సైదులమ్మతో హెచ్చరించగల ధైర్యం లేని పిరికివన్నాపి నాంచారయ్య.

బెంచీమీద కూర్చుంటూ లైటు వెలుగులో సైదులమ్మని చూశాడు.

వంటిమువ్వ పిల్క్యవీరె... కొప్పులో మల్లెపూలు... బిగుతైన శరీరం... కోరికను వెళ్ళగక్కలేక లోలోపలే లొట్టలేసుకున్నాడు.

"ఇవ్వాల్టికి మందు అయిపోయింది నాంచారయ్యా... ఇంటికెళ్ళిపోతావుండా..."

సారాకాదు వాక్కావల్సింది నువ్వు అనే భావనతో సైదులమ్మకేసి చూశాడు.

"మామూలిమ్మంటావా ఏంది...?" పదిరూపాయల నోటు అందించబోయింది!

ఆమె చేతిని అందుకోవాలనే ఆరాటంవున్నా... సాహసించలేకపోయాడు. బుగ్గ నిమురుకున్నాడు.

వేళాకోళానికి ఓ రోజు ఎవ్వరూ లేని సమయంలో చెయ్యిపట్టుకున్నందుకు చెంప ఛెళ్ళుమన్పించిన సంఘటన నాంచారయ్య కళ్ళముందు మెదిలింది.

అవునే... నాకు తెలుసు! నువ్వు నిప్పులాంటి ఆడదానివి!... నేనే ఎదవను!... నేనేకాదు... ఈ ఊళ్ళో నావంటి ఎదవలు శానామంది వున్నారు... మనసులోనే గొణుక్కుంటూ కూర్చున్నవాడల్లాలేచి ముందుకు సాగిపోయాడు నాంచారయ్య.

* * *

పెద్దరెడ్డి పంచలో కూర్చుని పేపరు తిరగేస్తున్నాడు.

అప్పుడే అక్కడికి పరుగులాంటి నడకతో గోవిందయ్య వచ్చాడు.

"ఇది విన్నారా... కాదు కాదు... మీకీ విషయం తెలుసా?..."

"ఏమిటలావచ్చావ్ గోవిందయ్యా... ఓహో ఈ రోజు ఆదివారం కదా... నీ బట్టలకొట్టుకు శెలవు అనుకుంటాను — రా! కూర్చో..." పాలేరుని కేకేసి ఓ గ్లాసుతో కాఫీ తెమ్మన్నాడు గోవిందయ్యకి.

"అది సరేనండి... విషయం చెప్పనివ్వండి ముందు..." మళ్ళీ ఏదో చెప్పబోయాడు

"అబ్బ! నీకు అంతా తొందరేనయ్యా.. మనిషివి హైరానపడిపోతున్నావెందుకూ... సైదులమ్మ నిన్ను పెళ్ళాడటానికి ఒప్పుకుందా ఏమిటి కొంపదీసి..." చేతిలో వేళ్ళ మధ్యవున్న ఆరిపోయిన చుట్టను దూరంగా విసిరేడు రెడ్డి.

"ఇంకెక్కడి సైదులమ్మండీ బాబు!"

"ఏమైంది దానికి...?"

"సైదులమ్మ చచ్చిపోయింది... కాదు.. కాదు... ఎవరో చంపేసి శవాన్ని ఊరిచివర పాడుబడ్డ బావిలోకి తోసేశారు..."

"నిజంగా..." నివ్వెరపోయాడు రెడ్డి.

"పాపం!... ఎవ్వరికీ దక్కకుండా చివరి

కి ఘోరమైన చావు వచ్చింది...''

''అదిసరే గోవిందయ్యా... వున్నట్టుండి రాత్రికి రాత్రి సైదులమ్మను ఎవరు చంపి వుంటారంటావ్!'' ఢీలాపడ్డ రెడ్డి హీనస్వరంతో అడిగాడు.

''అంతా మన్లాంటి మంచివాళ్ళే వుంటారా!... మనమంటే కోరికను మనసులోనే అణచుకుని, గుడ్లు మిటకరించి ఊరుకున్నాం. ధైర్యవంతులెవరో 'దాహం' తీర్చమని అడిగివుంటారు... కాదనటంతో కైలాసానికి పంపించివుండి వుంటారు సైదులమ్మని...'

''సరే... మనమల్లా వీధులోకెళ్దాంపద విషయమన్నా తెలుస్తుంది...'' రెడ్డి లేచి బయల్దేరాడు.

ఇంతలో బ్రహ్మానందం ఎదురయ్యాడు.

''పొద్దుటే నువ్వెదురయ్యావా...?'' కోపంగా చూశాడు రెడ్డి.

''గోవిందయ్య కూడా మీ వెంట వున్నాడూ అంటే... విషయం మీదాకా వచ్చిందన్నమాట...''

''ఏ విషయం?... దేనిగురించి!...'' తెలివట్టే అడిగాడు గోవిందయ్య.

''ఆదేనండీ... మన అందరికీ ఆత్మీయురాలైన సైదులమ్మ గురించి!!! ''

''ఏమైంది దానికి...''

రెడ్డి మాటకి అడ్డొచ్చి ''ఈ సమయంలో మనం వీధిలోకి దేనికి వెళ్ళడం... మీ పంచలో కూర్చుని మాట్లాడుకుందాం...''

ముగ్గురూ కుర్చీల్లో కూర్చుండిపోయారు.

''ఇంతకూ నువ్వు చెప్పొచ్చింది దేనిగురించి బ్రహ్మానందం...?'' అడిగాడు రెడ్డి.

''అదే... మన ఊరికి కొత్తగా వచ్చిన యస్సై లేడూ... ఇదంతా ఆయనగారి నిర్వాకమేనని మన పోలీసు కానిస్టేబులు వాంచారయ్య కళ్ళనీళ్ళు పెట్టుకుంటూ నాతో రహస్యంగా చెప్పాడు ఇంతకుముందే మా ఇంటి ముందుగా వెడుతూ...''

సైదులమ్మ చావుకీ... పోలీసు ఇన్స్పెక్టర్‌గారికీ ఏమిటయ్యా సంబంధం...?—'' విలదీసి అడిగాడు గోవిందయ్య.

''రాత్రి సారా దుకాణం మూసేసి



## అవును! నిజం!

మన కనురెప్పల్ని మనం కనీసం ఆరు సెకన్లకొకసారి మూసి తెరుస్తాం! మానవ జీవితంలో ఎవ్వరైనా తమ కనురెప్పల్ని కనీసం 250 మిలియన్లసార్లు మూసి తెరుస్తారట!

*నిజంగా! కావాలంటే గమనించి చూడండి!*

*మన కాలేయం పని చేయటం ఆగిపోతే.... 8 నుంచి 24 గంటలకన్నా ఎక్కువ బ్రతకలేం!*

—జూపిటర్

పదిగంటలు దాటేక పైదులమ్మ పడిచివెదుతోందట... సరిగ్గా అదే సమయంలో మన యస్సై బాగా మందు పట్టించాడో ఏమో రోడ్డుమీద ఆమెకు ఎదురైనాట్ట..."


"ఆ! తర్వాత..." ఆత్రంగా అడిగాడు గోవిందయ్య.

"బ్రోతల్ కేసు బనాయిస్తానని బెదిరించి స్టేషనుకి లాక్కెళ్ళాట్ట పైదులమ్మని. తీరా తీసుకెళ్ళాక ఇంకేముంది... అంతా స్టేషన్లోనే... తన మావాన్ని దోచుకున్నందుకు యస్సైని కొరికిందట... గిచ్చిందట... ఆ పళాన లాఠీతో చావచితక్కొట్టి... ఈడ్చుకెళ్ళి ఊరి చివర బావిలో తోసేశాట్ట..." క్లుప్తంగా చెప్పి కళ్ళు తుడుచుకున్నాడు బ్రహ్మానందం.

"ఇదంతా... నాంచారయ్యకెట్లా తెలిసిందీ..." రెడ్డి అడక్కుండా వుండలేకపోయాడు.

"ఈ భాగోతమంతా స్టేషన్లో డ్యూటీలోవున్న నాంచారయ్య కళ్ళముందే జరిగిందట... మళ్ళీ ఈ విషయం ఎక్కడా అనకండి.. మన కొంపలు అంటుకుంటాయ్ ..."

ఆ మాట విన్న పెద్దరెడ్డి, గోవిందయ్య అవాక్కయ్యారు. శిలాప్రతిమల్లా వుండిపోయారు. *



డిజైన్: కె.మునిరెడ్డి
(గ్రివ్స్‌పేట)